శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## వార్తకు స్పందన

### విచారణ చేపట్టిన డిప్యూటీ డైరెక్టర్



**కోవూరు , ఆగస్టు 31 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్య అంబులెన్స్ గత ఆరు నెలలుగా పనిచేయని విషయమై ఈ నెల 26న ఆరు నెలలుగా ఈ అంబులెన్స్ నిరుపయోగం అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి పశు సంవర్థక శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి నిశిత విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరుకు చెందిన పాడి రైతులు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు గత ఆరు నెలలుగా ఈ అంబులెన్స్ సేవలు లేకపోవడంతో పాడిరైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రతి నెలా ఈ అంబులెన్స్ జీతభత్యాల కోసం 63 వేలు, మందుల నిమిత్తం మరో కొంత నగదు ఖర్చు పెడుతున్నారే తప్ప ఈ సేవలు పాడి పశువులకు ఉపయోగపడలేకున్నాయన్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో అంబులెన్స్ కొనుగోలు చేసినా పాడి పశువులకు ఉపయోగపడనప్పుడు ఇవి ఈ ఆస్పత్రిలో ఉండడం నిరుపయోగం అన్నారు. దీనికి తోడు ఈ అంబులెన్స్‌పై పర్యవేక్షణ బాధ్యతలు సంబంధిత పశు సంవర్థక శాఖ కూడా లేకపోవడం పట్ల మందులు కూడా పక్కదారి పట్టే అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులు స్పందించి ఈ పశు అంబులెన్స్‌పై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపడితే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సంబంధిత అంబులెన్స్ డాక్టర్ నుంచి రైతుల నుంచి సమాచారం సేకరించామని, పూర్తి నివేదికను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్థక అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, రైతులు ఎం. సుధాకర్, బాలరవి, సుధీర్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జున, ఎల్‌ఎఎస్ సజ్జాద్ అహ్మద్, పశు సహాయకులు ఉన్నారు.

### విషజ్వారాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి-మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రామచంద్రాపురం, ఎఫ్.సి.ఐ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పరిశీలించి అక్కడ ఉన్నటువంటి ప్రజలతో వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్న నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు వ్యాప్తి ఎక్కువ అవుతున్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నగరపాలక సంస్థ నుండి అన్ని ప్రాంతాల పరిసరాలను శుభ్రం చేసుకొని ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ వంటి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ వారి పరిసర ప్రాంతాలని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనారోగ్యానికి సంబంధించి తల నొప్పి గాని, గొంతు నొప్పి గాని, కండరాల నొప్పి గాని ఇటువంటి లక్షణాలు కనిపిస్తే దగ్గరలో ఉన్నటువంటి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్లు చెప్పిన సూచనలు పాటించవలసిన అవసరం ఉందని తెలియజేశారు. నగరంలో మొత్తం 21 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని అందులో డాక్టర్, నర్సులు అందుబాటులో ఉండి కావలసినటువంటి పరిక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని పేర్కొన్నారు. ఎటువంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం లేకుండా వెంటనే దగ్గరలో ఉన్న పట్టణం ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తమ, తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. మీ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు ఈ జ్వరాలకు సంబంధించిన లక్షణాలను, అనారోగ్య లక్షణాలు తెలుపుతూ ప్రజలందరికీ అవగాహన కల్పిస్తారు అని తెలిపారు. ప్రజలందరూ నగరపాలక సంస్థ లో భాగస్వాములు అయి వారి చుట్టు పక్కల ప్రాంతంలో నీరు నిల్వ ఉన్న, చెత్త నిల్వ ఉన్నా నగరపాలక సంస్థ అధికారులకు తెలియజేయాలని కోరారు.

### జాతీయహకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుని అభినందించిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, ఆగస్టు31 ప్రభాతవార్త-విద్య** సెప్టెంబరు 9వ తేదీనుండి పంజాబ్‌రాష్ట్రం జలందర్‌లో నిర్వహించ నున్న జాతీయస్దాయి హాకీ పోటీలకు ఎంపికైన నగరంలోని స్దానిక కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్ది సబ్బి జస్వంత్‌ను తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. శనివారం ఎమ్మెల్సీని జస్వంత్ మర్యాదపూకర వ్రకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెలీ స్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు జాతీయస్దాయి పోటీల్లో కూడా జస్వంత్ విజయం సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 95 శాతం పింఛన్లు పంపిణీ



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా 95 శాతం వరకు పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేది ఆదివారం సెలవు కావడంతో శనివారం రోజునే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రక్రియ మొదలు కాగా, రాత్రి 7 గంటల సమయానికి 95 శాతం వరకు పింఛన్లను ప్రభుత్వ అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేసినట్లు ఆయన చెప్పారు. కోవూరు, నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం, రావూరు మండలాల్లో అత్యధికంగా 96 శాతం పైగా పింఛన్లను అందిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా నెల్లూరు నగరంలోని మూలపేట పొట్టి శ్రీరాములు బొమ్మ సమీపంలో కలెక్టర్ పింఛన్లు పంపిణీ చేశారు.

### కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల జిల్లాలో వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి అని కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతలు వెళ్లాలి అన్ని తెలిపారు. ఈ నెల 31 నుండి సెప్టెంబర్ 3వ తేదీ వరకు భారీ వర్షాలు హెచ్చరించిన దృష్ట్యా అధికారులు తమ కార్యాలయలలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలిని అని జిల్లా ఎక్కడైనా పంట నష్టం జరిగిన యడల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0861 - 2331261 టోల్ ఫ్రీ నెం. 1077 జిల్లా ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యల్లో తీసుకోవాలి అని ఈ సందర్భంగా తెలిపారు.

### కాకాణితో చంద్రశేఖర్ రెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త** నెల్లూరు డైకస్ రోడ్డులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డితో పలు కీలక అంశాలను చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు.

### సోమశిల జలాశయానికి పెరుగుతున్న వరద ప్రవాహం



**అనంతసాగరం, ఆగస్ట్ 31ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సోమశిల జలాశయానికి వరదప్రవాహం రోజురోజుకు పెరుగుతుంది. శనివారం సాయంత్రానికి 15,200క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో 36.28 టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎన్‌ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నాడెల్టాకు 550క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 6వేల క్యూసెక్కులు వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రనస్తుతం జలాశయం లో 93.257మీటర్ల మేర నీటి మట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి రూ.15 కోట్లు

**నెల్లూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త- వైద్యం** అండర్ గ్రౌండ్‌డ్రైనేజీ పనులను పూర్తి చేసేందుకు రూ.15 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని వెంకటేశ్వరపురం లోని పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటిని పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పునఃప్రారంభ పనులను మంత్రి ప్రారంభించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూగర్భ డ్రైనేజీ బ్లూప్రింట్ ప్లానింగ్‌ను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రోడ్ కట్టింగ్‌మిషన్‌తో మంత్రి స్వయంగా పనులు ప్రారంభించారు. దీంతో అక్కడ ఉన్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఆగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి నారాయణ చొరవతో పునర్జీవం వచ్చిందంటూ సంతోషించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ 2014-2019 లో తాను మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.580 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. అదే విధంగా రాబోయే తరవాల వారిని దృష్టిలో పెట్టుకుని నగర వాసులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు సంగం బ్యారేజీ నుంచి మరో రూ.550 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 95 శాతం మేర పనులన్ని పూర్తయ్యాయని, కేవలం 5 శాతం పనులు మాత్రమే ఉన్నాయన్నారు. మిగిలిన పనులు చేసి ఉంటే మూడు నెలల్లో అయిపోయి ఉండేవన్నారు. గత ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని సర్వనాశనం చేశారని తెలిపారు. 427 కిలో మీటర్ల లైన్ వేయాల్సి ఉంటే 390 కిలోమీటర్ల టీడీపీ ప్రభుత్వంలోనే అయిపోయిందని, మిగిలింది 36 కిలోమీటర్లేనని, అయితే దాన్ని కనీసం టచ్ కూడా చేయలేదన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ పనులను ఎల్ అండ్ టీ కంపెనీ వారితో మాట్లాడి ఆగిపోయిన పనులను పునఃప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు వారు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని చెప్పడంతో తాను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేలా రూ.15 కోట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

## తాగునీటికి రూ.3కోట్లు పనులను ప్రారంభించిన నారాయణ



కోసం, మరో రూ.3 కోట్లు తాగునీటి పథకం కోసం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి మీద నమ్మకంతో ఎల్‌అండ్‌టీ కంపెనీ వారు పనులు ప్రారంభిస్తున్నామని చెప్పినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖకు ఇవ్వాల్సిన నిధులు ఏమి అయ్యాయో తెలియడం లేదని ఎద్దేవం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిపోయిన నిధులన్ని తీసుకొచ్చేందుకు ఢిల్లీకి వెళ్లి మాట్లాడినట్లు చెప్పారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభ్యున్నతి కోసం రూ.454 కోట్లు నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రణాళికబద్ధంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఆ నిధులను వెచ్చించినట్లు మంత్రి చెప్పారు. కేంద్రమిచ్చిన రూ.5300 కోట్లు నిధులకి మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వక జగన్ ప్రభుత్వంతీసుకు రాలేకపోయింది. అలా ఎన్నో రూ.వేల కోట్లు వెనక్కి పోయాయని ఆగ్రహించారు. గత ముఖ్యమంత్రి ఇంటికే పరిమితం కావడంతో రాష్ట్ర పరిపాలన అధోగతి పాలైందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం వేల కోట్ల నిధులను పోగొట్టిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మున్సిపల్ మాజీ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, కమీషనర్ సూర్యతేజ, ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చేతకానితనంతో ఖజానా ఖాళీ



**నెల్లూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త- వైద్యం** వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతకానితనంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ చేశాడని, అయినా ముఖ్యమంత్రి నారా చంద్రాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిధులు లేమి ఉన్నా పింఛన్లు సకాలంలో అందజేస్తున్న ఘనత బాబుకి దక్కుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరంలోని 11వ డివిజన్‌లో ఉదయం నుండి పింఛన్లను నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజామున 6 గంటల నుంచే అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులైన వారందరికి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధంగా చెప్పిన సమయానికి పెన్షన్ పంపిణీ చేయడం మూడో నెల అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని ఉన్నప్పటికి ఈ నెలలో మాత్రం ఒకటో తేదీ ఆదివారం రావడంతో అధికారులను ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశంతోనే ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం పెన్షన్ నగదు కోసం కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.36 వేల కోట్లు నగదును వెచ్చిస్తుందన్నారు. గత ప్రభుత్వ అవగాహన పాలన రాహిత్యంతో ఖజానా ఖాళీ అయిందని మండిపడ్డారు. అయినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబునాయుడు సమయానికి పెన్షన్ నగదు ఇంటింటికి తీసుకెళ్లి ఇచ్చేలా ఆదేశించడం కూటమి ప్రభుత్వానికి ఉన్న కమీట్‌మెంట్ అని తెలిపారు. ఉదయం 6గంటల నుంచి పెన్షన్ పంపిణీ మొదలుపెట్టిన అధికారులందరికి తాను అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం గత ప్రభుత్వం రకరకాలుగా డైవర్ట్ చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖలో 2023-24 సంవత్సరానికి గాను మొదటి ఆరు నెలలకు 454 కోట్లు రూపాయలు ఇస్తే ఆ నిధులను మున్సిపాలిటీకి ఇవ్వమని చెబితే గత ప్రభుత్వం ఆ నిధులను కూడా ఏ విధంగా వాడేసారో అర్థం కావట్లేదని మంత్రి నారాయణ ఆగ్రహించారు. వాటిలో పాటు పంచాయతీ డిపార్టుమెంట్‌కు ఇచ్చిన రూ.900 కోట్ల రూపాయలను కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. ఈ నిధులన్ని కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు లోకల్ బాడీలకు ఇస్తుందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారులు వచ్చాక ముందుగా లోకల్ బాడీస్ బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఓ ప్రణాళిక బద్ధంగా పరిపాలన విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాహకం కారణంగా ఖజానా ఖాళీ అయినప్పటికి రాష్ట్ర అభివృద్ధి ధ్యేయమని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.454 కోట్ల రూపాయలను మున్సిపల్ శాఖకు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను మున్సిపాలిటీలకు ఇస్తే మళ్లీ కేంద్రం నిధులను మంజూరు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ ఫండ్ లేని వాటిని ఎవరు వదలుకోరని చెప్పారు. అలాంటిది గత ప్రభుత్వం ఆ నిధులను వదిలేసిందంటే ఆ ప్రభుత్వానికి ఫైనాన్షియల్ డిస్‌ప్లేలేదని మండిపడ్డారు. 2014-2019 లో తాను మంత్రి గా ఉన్న సమయంలో విరివిగా టిడ్కో గృహాలను మంజూరు చేయిస్తే వాటిని గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. దాని ద్వారా లబ్దిదారులకు నిరాశ మిగిలిందన్నారు. గత ముఖ్యమంత్రికి పరిపాలన తెలియక ఇగోతో ఎప్పుడు ఎవరిని అరెస్టు చేద్దామా ఏమి ఇబ్బంది పెడదామా అనే పరిపాలన సాగించారన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర అభివృద్ధి వైపు దిశగా ముందుకెళ్తున్నారని అన్నారు. అందులో భాగంగా నెల్లూరు లో ఈరోజు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పునఃప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముందు నెల 31 వ తేది పెన్షన్లు ఇవ్వడం చరిత్ర : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి ఆగష్టు 31 ప్రభాతవార్త** ముందు నెల 31 వ తేది ప్రజల ఖాతాలలో పెన్షన్ వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి ఎస్‌టి కాలనీలో పెన్షన్లు పంపిణి చేసిన సందర్భంగా ఆమె స్దానిక విలేఖర్లతో మాట్లాడారు. పెన్షన్లు తీసుకునే టప్పుడు లబ్దిదారుల ముఖాలలో సంతోషాన్ని చూస్తున్నామని అన్నారు. ప్రతి నెల పెన్షనర్లతో కలుసుకొని వారితో సంతోషం పంచుకోవాలని అనిపిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 3 వేల నుండి పెన్షన్ ఒక్కసారి 4 వేలు చేయడం ఒక అద్భుతమని అన్నారు. ముఖ్యమంత్ర చంద్రబాబునాయుడు అభివృద్ధిని సంక్షేమాన్ని రెండింటిని సమానంచేస్తున్నారని కొనియాడారు. ప్రతి నెల ఒక గ్రామంలో నేను పెన్షన్లు పంపిణి చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు. నాయకులు, అధికారులు గ్రామాలలో తిరిగినప్పుడు సమస్యలు తెలుస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి జిల్లా రైతు భాగంఅద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, సూరా శ్రీనివాసులురెడ్డి, బత్తల హరికృష్ణా, పెనుబల్లి సర్పంచ్ పెంచలయ్య, వింజం రామానాయుడు, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, దశరద్, బండ్ల కొండయ్య, మినగల్లు సురేష్‌రెడ్డి, శశిదర్‌రెడ్డి, సాల్మాన్‌పురం నాయకులు కొండారెడ్డి, పెనుబల్లి నాయకులు పెనుబల్లి సురేష్‌రెడ్డి, మహేంద్ర, చందు, తదితరులు పాల్గొన్నారు.

## జోరువర్షంలో పెన్షన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 31 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో శనివారం తెల్లవారుజామునుండే పెన్షన్ల పంపిణి కార్యక్రమం జోరువర్షంలో సాగింది. కావలి పట్టణ 12వ వార్డు అరుంధతీయవాడలో పెన్షన్ల పంపిణిలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని జోరువర్షంలో లబ్దిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లను అందచేశారు. ఈ సారి ఒకరోజు ముందే పండగ వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షంలో సైతం పెన్షన్లను పంపిణి చేస్తున్న అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడవసారి పెన్షన్ పంపిణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 1వతేది ఆదివారం కావడంతో పెన్షన్ కోసం ఎదురుచూపులు ఉండకూడదని ముందురోజే పెన్షన్లను పంపిణి చేయడం జరిగిందన్నారు. రాజు మంచివాడైతే రాష్ట్రం దేశం బాగుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్న తపన ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడన్నారు. అందుకే ప్రకృతి కూడా పులకిస్తూ సహకరిస్తుందన్నారు. రామరాజ్యంలా చంద్రబాబు పరిపాలన ఉందన్నారు. పెన్షన్లన్ని శనివారమే పంపిణి చేయాలన్న చిత్తశుద్ధితో అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ సాయిరామ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, వార్డు నాయకులు దావులూరి దేవకుమార్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, హరినారపరెడ్డి, పోట్లూరు శ్రీనివాసులు, మంద రమేష్, బొమ్మ రమణయ్య, వంశి, సింగయ్య, యంయస్, పర్వతరెడ్డి, వేణు, జలదంకి శ్రీను, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జడివానలో పెన్షన్ల పంపిణీ : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, ఆగస్ట్31ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ చేయాలనే ఆదేశాలతో శనివారం వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జడివానలో అవ్వ, తాతల ఇంటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్‌దారుల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1వ తేదీ ఆదివారం రావడంతో ముందుగా నే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం సమయానికి 89శాతం పెన్షన్లు పంపిణీ చేశారన్నారు.

**ఉదయగిరి నియోజకవర్గాన్ని** అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఇరిగేషన్, ఉపాది కొరకు పలు ప్రతిపాదనలు తీసుకెళ్ళామన్నారు. కొంతసమయంలో ఈప్రాంతానికి తాగునీరు, సాగునీరు వచ్చే విధంగా తగిన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ప్రాజెక్టులన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రస్తుత ప్రభుత్వం ఆప్రాజెక్టులపై దృష్టిసారించి అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు వివరించడంతో రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. త్వరలోనే రాష్ట్రం అన్ని విధాల బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ , ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మద్దినేని నాగేశ్వరరావ్, మద్దినేని నరేంద్ర, ఎస్.కె.మహబూబ్‌బాషా, నీలం పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## బదరీల పాఠశాలలో విద్యార్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ



బుచ్చి **ఆగష్టు 31 ప్రభాతవార్త** ప్రగతి చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బదరీల పాఠశాలలో శనివారం హ్యూమన్ రైట్స్ కన్వర్షన్ కమిటీ ఏపి స్టేట్ ప్రెస్ వింగ్ చైర్మన్ డి.వరప్రసాద్ జన్మదిన పురస్కరించుకొని పిల్లలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లల మధ్య తాను పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అని నేషనల్ చైర్మన్ ఎస్.వి రమణయ్య ఆదేశాలతో ఆంధ్రరాష్ట్రంలో హెచ్ఆర్సిసిఐలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు. అనంతరం రామకృష్ణా నగర్‌లోని శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతు 2023లో తాను అవయవదానం చేస్తునట్లు ప్రకటించానని తెలిపారు. జర్నలిస్టులలో తాను మొట్టమొదట ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్ధులతో సహపంక్తి బోజనం చేసిన బుచ్చి తహసిల్దారు



**బుచ్చి ఆగష్టు 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రేబాల గ్రామంలో తహసిల్దారు పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థులను పెడుతున్న మధ్యహ్నా బోజనం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు తహసిల్దారు తన సొంత నగదుతో బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని విద్యార్థులందరు ఉన్నతమైన లక్ష్యాలతో చదవాలని ఆయన సూచించారు. తాను ఎంత కష్టపడి చదువకొని తహసిల్దారు అయింది విద్యార్థులకు వివరించారు. సర్పంచ్ లఘుంతోటి మస్తానయ్య, సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ. సెక్రటరీ శ్యామ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## చంద్రబాబు ఏది చేసినా ఒక చరిత్ర



**బుచ్చి ఆగష్టు 31 ప్రభాతవార్త** దేశ చరిత్రలో ముందునెల 31 వ తేది పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని తెలుగుదేశం నాయకులు విజంం రామానాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం కమీష నర్ చంద్రశేఖర్‌రెడ్డి తో కలిసి వం ర్షాన్ని సైతం లెక్క చేయకుండా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ఇచ్చిన వాగ్దానాలన్ని ఒక్కొక్కటిగా నెరవేరస్తు ముందుకు వెళుతున్నారని అన్నారు. రానున్న రోజులలో ఆయన సంక్షేమం అభివృద్ధి రెండింటిని సమానంగా చేస్తు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తారని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులున్నారు.

## నేడు తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన ఎమ్మెల్యే



కావలి, ఆగస్టు 31 ప్రభాతవార్త గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అధ్వాన్న స్థితికి చేరుకుని ఎంతో మంది వాహనదారుల ప్రాణాలను బలికొన్న తుమ్మలపెంట రోడ్డుకు సెప్టెంబర్ 1వ తేది శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1వ తేదికి చంద్రబాబునాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి 29 సంవత్సరాలు పూర్తికావడం అదే రోజున తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైసిపి పాలకుల నిర్లక్ష్యానికి అంతిమయాత్ర కడుతూ ఆదివారం ఉదయం 7.30 గంటలకు కావలి పట్టణంలోని భారత్‌గ్యాస్ వద్దనుండి తుమ్మలపెంట వరకు తొమ్మిది కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. తుమ్మలపెంటలో మహిళల చేత శంకుస్థాపన చేయించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొంటారని తెలిపారు. ఎన్నోయేళ్లుగా రోడ్డులేక ప్రమాదాలకు గురౌతున్న మత్స్యకారుల కల నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## ఒక రోజు ముందే అవ్వతాతల కళ్ళల్లో ఆనందం



**నెల్లూరు రూరల్, ఆగష్టు 31, ప్రభాతవార్త** ఒకటో తారీకు ఒక్కరోజు ముందే అవ్వతాతల కళ్ళల్లో ఆనందం మొదలైంది. 35వ డివిజన్ లేక్ వ్యూ కాలనీలో ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ల పంపిణీ విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉదారంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ పొట్టిగా ఉంటాయని తెలిపారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరానికి అడుగు ముందుకు పడలేదు. కేంద్రం సహాయ సహకారంతో చంద్రబాబు నాయుడు పోలవరాన్ని పరుగులు పెడుతుందని తెలిపారు. ప్రపంచంలేనే మంచి రాజధాని ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మున్నెం పెంచలనాయుడు, కోఆప్షన్ సభ్యులు షేక్ వహిదా, టిడిపి నాయకులు బర్నాబాస్, యాకసిరి ప్రశాంత్ కిరణ్, వాసిరెడ్డి చంద్ర నాగ్, లక్ష్మీరెడ్డి, షంషుద్దీన్, మల్లి కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్‌లో వైసిపీ ఖాళీ..?

### ఎన్నికల అనంతరం నెల్లూరు రూరల్ రాజకీయం దశావతారంగా మారింది నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతిపక్షమే లేకుండా పావులు కలుపుతున్నారు. కక్షలు వద్దు.. కక్ష సాధింపు చర్యలు వద్దు వారు తప్పు చేశారని మనం తప్పు చేస్తే ఎలా..? అంటూ టిడిపి కార్యకర్తలకు మందలిస్తూ ఎలాంటి కక్ష సాధింపులు ఉండకూడదు అంటూ టిడిపి నాయకులకు వార్నింగ్ ఇస్తూ అందరినీ కలుపుకునే ప్రయత్నం రూరల్ ఎమ్మెల్యే చేస్తున్నారు. ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా ఇప్పటికే కోటంరెడ్డి సోదరుల వెంట తొమ్మిది మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఇప్పుడు మరో 13 మంది కార్పొరేటర్లు కోటంరెడ్డి సోదరులతో కలిసి నడిచేందుకు సిద్ధిమవుతున్నారు. దీంతో వారికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేపథ్యంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 13 మంది కార్పొరేటర్‌ను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించేందుకు అంగీకరించారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ సారథ్యంలో నెల్లూరు నగరంలో మరో పది మంది వైసిపి కార్పొరేటర్లు త్వరలోనే టిడిపి తీర్థం పుచ్చుకొని ఉన్నారని విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో ఆదివారం ఉదయం అశోక్ నాయుడు, పేనేటి సుధాకర్, రియాజ్ , సతీమణి ఫమీదా టిడిపి తీర్థం పుచ్చుకొని ఉన్నారు. ఇదే జరిగితే నెల్లూరు కార్పొరేషన్ వైసిపి పూర్తిగా కాళీ కానుంది.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా ఉప విద్యాశాఖాధికారి



మర్రిపాడు, ఆగస్ట్31ప్రభాతవార్త: మర్రి పాడు మండలం లోని చుంచులూరు, కదిరి నాయుడుపల్లి , టిఎస్‌పేట, బ్రాహ్మణపల్లి , కంపస ముద్రం ఉన్నత పాఠశాలలను ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి గోపాల్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి రోల్‌మోడల్‌గా ఉండాలన్నారు. ఈసందర్భంగా వారి దృష్టికి వచ్చిన పాఠశాలల్లోని పలు రకాల సమస్యలకు సామరస్యంగా పరిష్కార మార్గాలను చూపారు. మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , సిఎంఆర్టీ కస్తూరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మంత్రి ఆనం పర్యటన

మర్రిపాడు, ఆగస్ట్31ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం 8.30గంటలకు సంగం మండలం వంగల్లు గ్రామంలో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారి, ఉదయం 10గంటలకు మర్రిపాడు మండలం కృష్ణాపురంలో 2.65కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మితం కానున్న ప్రాధమిక ఆరోగ్యకేంద్రం భవనాలకు శంఖుస్థాపన గావిస్తారని, మధ్యాహ్నం 12గంటలుక బ్రాహ్మణపల్లిలోని పిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తారని ఈకార్యక్రమాల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలసి పాల్గొంటారని మంత్రి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి- సిడిపిఒ



ఆత్మకూరు, ఆగస్ట్31ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు సమాజంలోని అందరూ తమవంతుగా విరివిగా మొక్కలు నాటి పెంచాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత పిలుపునిచ్చారు. శనివారం "తల్లిపేరు ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ప్రాంగణంలో శనివారం సిడిపిఒ సునీలత మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం వృక్ష సంపదను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వాతావరణ సమతుల్యత కోసం , సక్రమంగా వర్షాలు కురిసేందుకు మొక్కలు విరివిగా నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాతావరణ సమతుల్యతతో పాటు పర్యావరణం పరిరక్షించబడుతుందని , పచ్చదనం వెల్లివిరుస్తుందని , ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని సిడిపిఒ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, కస్తూరి, విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది మహాలక్ష్మి, జ్యోతి, కరీమా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామాక్షితాయి నిత్య అన్నదానికి 50 వేలు విరాళం



బుచ్చి ఆగష్టు 31ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారి నిత్యాన్నధానం కార్యక్రమానికి 50 వేల 116 రూపాయాలు విరాళం అందజేసినట్లు ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. నెల్లూరుకి చెందిన కొంజేటి వెంకట సత్యనారాయణ, లక్ష్మీకుమారి అమ్మవారికి ఈవిరాళం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక పూజ చేయించి శ్రీవార్ల శేషవస్త్రం, కుంకుమ, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## కావలి ఆర్టీసి డిపోలో కార్మిక పరిషత్ ఆవిర్భావం



కావలి, ఆగస్టు 31 ప్రభాతవార్త ఆర్టీసి బలోపేతానికి టిడిపి చంద్రబాబు అభిమానులైన కార్మికులు తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టియన్‌టియుసి) అనుబంధ కార్మిక పరిషత్తులో సభ్యులుగా చేరాలని ఈ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం కావలి ఆర్టీసి డిపోలో కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయలేదన్నారు. కార్మికులకు ఇవ్వవలసిన భత్యాలను కూడా ఇవ్వలేదన్నారు. పరోక్షంగా ఆర్టీసి నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. ఆర్టీసి మనుగడను కార్మిక హక్కులను కాపాడుకోవడానికి కార్మిక పరిషత్‌ను బలపర్చాలన్నారు. కావలి డిపోకమిటిని ప్రకటించారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులకు నూతన కమిటిని పరిచయం చేశారు. డిపో కమిటి సలహాదారులుగా సీనియర్ కార్మిక నాయకుడు గురజాల నాగేశ్వరరావు, అద్యక్షులుగా కెవి.రమణయ్య, డిపో కార్యదర్శిగా కె.శ్రీనివాసులు, ఉపాద్యక్షులుగా యం.సూరిబాబు, సహాయకార్యదర్శిగా సింహాద్రి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బ్రహ్మారెడ్డి మరో పదిమందిని కార్యవర్గసభ్యులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వై.రాము, ప్రచార కార్యదర్శి, వై.రమేష్, కోశాధికారి సురేంద్ర, నెల్లూరు రీజియన్ ప్రచార కార్యదర్శి కామవేశ్వరరావు, డిపో కార్మికనాయకులు పరిటాల శేషయ్య, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొద్దిపాటి వర్షానికే అసౌకర్యంగ రోడ్లు



బిట్రగుంట, ఆగష్ట్31, ప్రభాతవార్తఃబోగోలు మండలం నాగులవరం పంచాయతీలో కొద్దిపాటి వర్షానికే రోడ్లు ప్రజలకు అసౌకర్యంగ తయారయ్యాయి. దీనివల్ల ప్రజలు తీవ్రంగ ఇబ్బందులు పడుతున్నా,రు. ప్రధానంగ గ్రమంలో పాఠశాలలకు విద్యార్థులు వెళ్ళాలన్నా, ఆరోగ్యకేంద్రానకి వెళ్ళాలన్నా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు స్పందించి ఉపాదిహామి పదకంకింద గ్రామంలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

## దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించండి



కందుకూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఘనంగా వర్ధంతి నివాళులర్పించాలని కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2న జరిగే 15వ వర్ధంతి సందర్భంగా ఆ మహానేత సేవలను గుర్తు చేసుకుంటూ పలు సేవా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని, మండల కేంద్రాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులు, అభిమానులు తప్పక పాల్గొని కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. విగ్రహాలు లేని చోట వైఎస్సార్ చిత్రపటాలను ఏర్పాటు చేసుకొని పార్టీ కార్యాలయాల్లో కార్యక్రమాల్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మోషే



కందుకూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ నెలలో పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సెంటర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఆగష్టు 31న శనివారం తెల్లవారుజాము నుంచే ప్రభుత్వ అధికారులు జోరువానను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి అంగన్‌వాడీ వర్కర్ రేవూరి శశికళతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసిన కార్యక్రమం కందుకూరు మండలం పందలపాడు గ్రామంలో జరిగిందని మోషే తెలియజేశారు. ఒక రోజు ముందుగానే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్ దారులు ఆనందాలకు అవధులు లేకుండా పోయాయని మోషే మీడియాకు తెలియజేశారు. పెన్షన్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పిల్లిపోగు జయ కుమార్, వర్ల జోసెఫ్ కిషోర్, గోచిపాతుల బద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే



కందుకూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, మరో రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆయన చరవాణి ద్వారా ప్రభాతవార్త ప్రతినిధితో శనివారం మాట్లాడారు. తుఫాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఉంటుందని, తీరం దాటిన తదుపరి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా నియోజకవర్గంలోని ప్రజలు శిధిలమైన పాత ఇండ్లలో ఉండవద్దని సూచించారు. వర్షాల కారణంగా గోడలు, శ్లాబ్‌లు కూలే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. అదే విధంగా చెరువుల్లో, వాగుల్లో, కాలువల్లో నీరు అధికంగా చేరడంతో స్నానాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చిన్నారులను నీటి ప్రవాహాల వద్దకు తీసుకెళ్లవద్దని తెలిపారు. అలాగే పిడుగులు పడే అవకాశ ఉన్నందున పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అలాగే గుడ్లూరు, ఉలవపాడు మండలాలకు చెందిన మత్స్యకారులు సముద్రంలోకి వేటకి వెళ్లవద్దని స్పష్టం చేశారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అలాగే ఆహారం విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. రోగాల భారిన పడిన వెంటనే అలసత్వం వహించకుండా వెంటనే వైద్యున్ని సంప్రదించి మెరుగైన వైద్యసేవలు పొందాలని చెప్పారు. వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యంపై ఆరా తీస్తూ ప్రజారోగ్యం రక్షణకు శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే నగర పరిధిలో వర్షాల కారణంగా కాలువల్లో చెత్తాచెదారం నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు.

## విశిష్ట సేవలు అందించిన శ్రీనివాసరావు



**నెల్లూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త- వైద్యం** అంకితభావంతో విశిష్టమైన సేవలను అందించి శ్రీనివాసరావు అందరి అభిమానాన్ని పొందారని జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య కొనియాడారు. శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమావేశ మందిరంలో డెమో అధికారి బి.శ్రీనివాసరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ పెంచలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ శ్రీనివాసరావు బాధ్యతలను నిర్వర్తించడంలో నిబద్ధత, కార్యశీలత చూపేవాడన్నారు. అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్‌వల్లి, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ వి.శ్రీనాథ్, ఎం.పెంచలయ్యలు మాట్లాడుతూ శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య శాఖకు ఉన్నతమైన సేవలను అందించి అందరి అభిమానాన్ని అందుకున్నాడని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేటర్స్ మీడియా అధికారుల గౌరవ అధ్యక్షుడు ఎండీ నవాజ్ ఖాన్, వి.ఆంజనేయ ప్రసాద్, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు శాఖవరకు వేణుగోపాల్ హంస, జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకరరావులు శ్రీనివాసరావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో కే.కనకరత్నం, కే.ధర్మేంద్ర, పలువురు హెల్త్ ఎడ్యుకేటర్లు పాల్గొన్నారు.

## 31నే పింఛన్లు ఇవ్వడం చరిత్ర



**నెల్లూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త-వైద్యం** దేశ చరిత్రలో ఎప్పుడు ఎక్కడా ఎన్నడూ లేని విధంగా 31వ తేదీన లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం దేశ చరిత్రలో ఓ సరికొత్త రికార్డు అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, షరణిలు తెలియజేశారు. శుక్రవారం నగర నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో లబ్దిదారులకు వారు శనివారం ఉదయం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి, షరణి సింధూరలు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమర్ధవంతంగా ఇవ్వగల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొనియాడారు. నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దగల విజన్ మంత్రి నారాయణకే ఉందని ఘంటాపథంగా చెప్పారు. ఆ దిశగా వ్యూహాత్మకంగా మంత్రి నారాయణ అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు. 1వ తేదీ ఆదివారం వచ్చిందని, 31వ తేదీనే పింఛన్లు ఇవ్వడం దేశ చరిత్రలో మొదటి సారి అని తెలిపారు. అధికారులు, నాయకులు సమన్వయంతో ఉదయం నుండే లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం హర్షించ దగ్గ విషయమని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీల మేరకు నెల్లూరులో త్వరలో అన్ని పనులను పూర్తి చేస్తామని సింధూర భరోసా ఇచ్చారు.

## కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సైదాపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త** బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కారణంగా నెల్లూరు జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా సైదాపురం మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎన్.కాంతికుమార్ తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే పోలీసు స్టేషన్‌లో పోలీసులకు సమాచారాన్ని తెలియజేయాలని ఎస్సై కాంతికుమార్ తెలిపారు.

## వర్షంలోను ఇంటింటికిపెన్షన్లు పంపిణి



చేజర్ల ఆగష్టు 31 ప్రభాతవార్త చేజర్ల మండలంలో ఉదయం నుండి జోరుగా వర్షంపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటలకే పెన్షన్లు దారుల ఇంటికివెళ్లిపంపిణి చేశారు.ఈ సందర్బంగా 15 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాలలో వున్న పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయ అధికారులు వర్షాన్ని లెక్క చేయకుండా పంపిణి చేశారు.సెప్టెంబర్ 1 వ తేది ఆదివారం రావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణి చేయడం జరిగింది. ఈక్రమంలో పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి అధికారులు పెన్షన్లు పంపిని చేయడంతో అధికారులను,రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు అభినందించారు.

## కావలి పిజి సెంటర్‌నందు జాబ్ మేళా

**కావలి రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు మరియు సిడాప్ సంయుక్తంగా తేది 03.09.2024న విక్రమ సింహపురి యూనివర్సిటి కావలి పిజి సెంటర్‌నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపియస్‌యస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వినీల్ కుమార్ మరియు విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పిజి సెంటర్ ప్రిన్సిపల్ తెలియచేశారు. ఈ జాబ్ మేళానందు కెఎల్ గ్రూప్ ఆమెజాన్, ఆప్టో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, టిసిఎల్ గ్రీన్‌టెక్ పరిశ్రమలు, డైకిన్ మరియు అమరరాజ బ్యాటరీస్ కంపెనిలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించునని తెలియచేశారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. జిల్లాలో ఉన్న యస్‌యస్‌సి నుండి డిగ్రి (ఏనీ) ఐటిఐ, డిప్లొమో చదివిన నిరుద్యోగ యువత అందరూ ఉపయోగించుకోవాలని తెలియచేశారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే యువతి,యువకులు వారి వెంట ఆధార్‌కార్డ్ జెరాక్స్, బయోడెటా, రెజ్యూమ్ తీసుకురావలెనని తెలియచేశారు. మరిన్ని వివరములకు సెల్ నెం : 8074634065, 6301543185ను సంప్రదించవలెనని కోరారు.

## గిరిజన బాలుర పాఠశాలనందు ఉచిత దంతవైద్య శిబిరం



**కావలి రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** మున్సిపల్ మాజి ఛైర్మన్, కావలి పియస్ఆర్ ట్రస్ట్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు సలహాలు, సూచనలతో విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.ఖాదర్ బాష ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాలనందు శనివారం దంతవైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్‌బాబు పర్యవేక్షణలో ప్రిన్సిపల్ యన్.శ్యాంసుధాకర్ ఆహ్వానం మేరకు విద్యార్థులకు ఉచితంగా దంతపరిక్షలు నిర్వహించి అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ వినోద్‌బాబు మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు రెండుసార్లు బ్రష్‌తో పళ్లు శుభ్రపర్చుకోవాలని తెలియచేశారు. భోజనం చేసిన వెంటనే నోటిని నీళ్లతో పుక్కించుకోవాలని తెలిపారు. ఫ్లోరైడ్, ఫ్లాస్ ఉన్న టూత్‌పేస్ట్‌లను వాడాలన్నారు. చక్కెర అధికంగా ఉన్న పదార్థాలను తినకూడదని తెలియచేశారు. నిద్రకు ముందు అల్పాహారం చేయరాదని తెలిపారు. షేక్ ఖాదర్‌బాష మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకుంటూ చదువుల విషయంలో శ్రద్ధ చూపాలని తెలియచేశారు. ప్రిన్సిపల్ శ్యాంసుధాకర్ మాట్లాడారు. మా కోరిక మేరకు విద్యార్థులకు దంత పరిక్షలు నిర్వహించేందుకు కారకులైన డాక్టర్ యన్ ప్రభాకర్‌నాయుడుకు, డాక్టర్ వినయ్ వినోద్‌బాబుకు షేక్ ఖాదర్‌బాషలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల సిబ్బంది, వెంకటసాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిగ్‌బాస్ ఆదిరెడ్డి నూతన గృహప్రవేశ పూజలో పాల్గొన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 31 ప్రభాతవార్త** కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డులోని ప్రకృతి లేఅవుట్‌లో బిగ్‌బాస్ ఆదిరెడ్డి నూతన గృహప్రవేశ పూజాకార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శనివారం పాల్గొన్నారు. ఆదిరెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే దగుమాటి వెంట టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



**పొదలకూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త** పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ హానీఫ్‌ని ఆర్యవైశ్య సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఎస్ఐని కలిసిన వారిలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా అమర్తలురు చెంచయ్య, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు తన్నీరు సురేష్ బాబు, పొదలకూరు టౌన్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గుబ్బిం మీరా మధు, ఎస్‌పి ఎస్ఆర్ నెల్లూరు రూరల్ జిల్లా కార్యదర్శి పిన్నెల ప్రభాకర్, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు చిట్లూర్ వెంకట సుబ్రమణ్యం స్వామి, పొదలకూరు బీజేపి పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచపుతి ధనుంజయ, కృష్ణం రమణయ్య, ఆకులూరు విజయా, వడ్లపుటి శ్రీనివాసులు, పెసల వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఏఎస్‌పేటలో 95శాతం సామాజిక పెన్షన్ పంపిణీ



అనుమసముద్రంపేట,ఆగస్ట్31ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ శనివారం ఏఎస్‌పేటలో 95శాతం జరిగిందని మండల అభివృద్ధి అధికారి సి.శ్రీనివాసులు తెలిపారు. సెప్టెంబర్ 1న పంపిణీ చేయాల్సిన సామాజిక భద్రతా పెన్షన్లు 1వ తేదీ ఆదివారం కావడంతో ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా ముందురోజే అవ్వ, తాతలకు , వివిధ వర్గాలకు పెన్షన్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు వచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకరోజు ముందుగా మండలంలోని 19పంచాయతీల పరిధిలో ఉన్న పెన్షన్‌దారులకు సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు పంపిణీ చేశారని ఎంపిడిఓ తెలిపారు. మండలంలో 4993మంది వివిధ వర్గాలకు చెందిన పెన్షన్‌దారులు ఉండగా 4751మందికి పెన్షన్లు అందజేశారు. 242మంది మాత్రమే మిగిలిన వారికి 2వ తేదీన పంపిణీ చేస్తామని ఎంపిడిఓ శ్రీనివాసులు తెలిపారు. లబ్ధిదారులు 2వ తేదీ అందుబాటులో ఉండి సహకరించాలని ఆయన కోరారు. మండలంలోని అనుమసముద్రం సచివాలయ పరిధిలో టిడిపి నాయకుల సమక్షంలో ఎంపిడిఓ పెన్షన్లు అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు పులిమి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి భరత్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గంధమహోత్సవానికి కట్టుదిట్టమైన భద్రత - సిఐ వేమారెడ్డి



అనుమసముద్రంపేట,ఆగస్ట్31ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో వెలసియున్న శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి దర్గా 251వ గంధమహోత్సవానికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయనున్నట్లు సంగం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.వేమారెడ్డి తెలిపారు. ఆమేరకు ఆయన శనివారం దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాటును పరిశీలించారు. అంతకు ముందు ఆయన హజరత్ వారి దర్గాలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. సందల్‌మాలీ, దొరసానమ్మ గంధం, పెద్ద గంధం మహోత్సవానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తారని , భక్తులు కూడా పోలీసులకు తమ సహాయ సహకారాలు అందించి ప్రశాంతమైన వాతావరణంలో దర్శనాలు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వె ంట స్థానిక ఎస్ఐ సైదులు, దర్గా ఇఓ-2 షేక్ షరీఫ్, అకౌంటెంట్ ఖాజాహుసేన్, పోలీస్ సిబ్బంది , దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సిఐ వెంకటరమణ



**వింజమూరు,ఆగస్ట్31ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిగిరి సిఐ వెంకటరమణ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలిగిరి సర్కిల్ పరిధిలోని కలిగిరి , కొండాపురం,వింజమూరుమండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

## హౌసింగ్ నిర్మాణాలపై సమీక్షా సమావేశం

**సైదాపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పక్కా గృహాల నిర్మాణ స్థితిగతులపై మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో గృహనిర్మాణం, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ భాస్కరరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైదాపురంలో సామాజిక పెన్షన్ల పండుగ

**సైదాపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని 31 పంచాయతీల్లో ఉన్న గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగలా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేకాధికారులు, సచివాలయ సిబ్బంది లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ సైదాపురం మండలంలో 7,148 లబ్దిదారులకు పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలోనే సైదాపురం మండలం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

## కలిచేడులో మొక్కలు నాటిన జనసేన శ్రేణులు



**సైదాపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త** సెప్టెంబర్ 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ముందుగా మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల నందు జనసేన సీనియర్ నాయకులు ఎన్ఆర్ఐ పెద్దిశెట్టి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం మొక్కలు నా టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సిహెచ్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు పూసల లక్ష్మీమల్లేశ్వరరావు, చెక్కా మనోహర్, యాటగిరి బాలు, దార్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



**సైదాపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు ప్రస్తుత సీజన్‌లో వచ్చే అంటువ్యాధుల నివారణ చర్యలపై వైద్యులను అడిగితెలుసుకున్నారు.వైద్యులు అంటువ్యాధుల పట్లఅప్రమత్తంగా ఉండాలని,తెలిపారు. ఆయనవెంటవైద్యాధికారిశ్రావణి,సిబ్బంది ఉన్నారు.

## ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేత



**మనుబోలు, ఆగష్టు 31, ప్రభాతవార్త** మనుబోలు పోలీసు స్టేషన్‌లో ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు మేడికొండ శ్రీహరినాయుడు శనివారం ఉదయం మనుబోలు ఎస్సై రాకేష్‌ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మండలంలోని చెరుకుమూడికి చెందిన మేడికొండ శ్రీహరినాయుడు చిత్తూరు జిల్లా తిరుపతిలో తెలుగుదేశం పార్టీ నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి పార్టీలో భాగా గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మేడికొండ శ్రీహరినాయుడు చాలా దగ్గరి వాడు. ఈ ప్రయత్నంలో విజయవాడ నుంచి కుటుంబ సమేతంగా తిరుపతి వెళ్తూ శ్రీహరినాయుడు శనివారం ఉదయం తన అనుచరులతో కలిసి ఎస్సైను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి ఎస్సైతో చర్చించారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయని ఆకాంక్షించారు. మండలంలో పేద ప్రజలకు అండగా ఉండాలని ఎస్సైను కోరారు. ఆయన వెంట చెరుకుమూడి గ్రామ టీడీపీ నాయకులు రఘురామయ్య, బొలిగర్ల వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసులు, డి.వెంకటేశ్వర్లు, యు.చిరంజీవి, బి.వెంకటేశ్వర్లు, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## నేడు కమ్మపాళెంలో పోలేరమ్మ పొంగళ్ళు

**జలదంకి, ఆగస్ట్31, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతి పరిధిలోని కమ్మపాళెంలో గ్రామదేవత పోలేరమ్మ పొంగళ్ళు ఆదివారం వైభవంగ నిర్వహించనున్నట్లు నిర్మావహక కమిటి తెలిపారు.అమ్మవారి గుడి నిర్మించి మూడు వసంతాలు అయిన సందర్భాన్ని పురష్కరించుకొని వేడుకతలపెట్టామని చెప్పారు.ఉదయం నుంచి సాంప్రదాయ బద్దంగ పొంగళ్ళు మొక్కులు తీర్చుకొనుట,నైవేద్యాలు సమర్పించుట వంటివి చేపడతామని కావున అందరు ఈఆద్యాత్మిక కర్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పెన్షన్ల పంపణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

**కొడవలూరు ఆగష్టు 31 ప్రభాతవార్త :** గతంలో ఎన్నడు లేని విధంగా, ఏ పార్టీ చేయలేని సాహసం, ,కన్‌డీఎ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు ముందుగా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చెయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నార్తరాజుపాలెం గ్రామ పంచాయితీ నందు శనివారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలసి సచివాలయం సిబ్బంది పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చెయటం జరిగింది. అందుబాటులో లేని పెన్షన్ల లబ్ధిదారులకు సోమవారం ఇవ్వటం జరుగుతుందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరకాటి మల్లికార్జున్, కార్యదర్శి సురేష్ తదితరు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమం

**కొడవలూరు ఆగష్టు 31 ప్రభాతవార్త** : కొడవలూరు మండలంలోని పాతవంగల్లు గ్రామ పంచాయితీ, వడ్డిపాలెంభఆ అంగన్వాడీ నందు శనివారం కోవూరు ప్రోజెక్ట్ యల్లాయపాళెం సెక్టారు అంగన్వాడీ సూపర్వైజరు పద్మావతి పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు సిరి మావిళ్ల రవి బాబు, నళిని మరియు గ్రామస్తులతో కలసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కుమారి, రఘురామయ్య, పెంచలయ్య, తులశమ్మ, రామయ్య, అంగన్వాడీ ఆయా అరుణ పాల్గొన్నారు.

## ఇరిగేషన్ పనులను ప్రక్షాళన చేస్తాం ఎమ్మెల్యే సోమిరెడ్డి



**మనుబోలు, ఆగష్టు 31, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా ప్ర భుత్వంలో జరిగిన ఇరిగేషన్, జగ నన్న కాలనీలో జరిగిన భూ కుం భకోణాలు, దోపిడిపైన విజిలెన్స్ విచారణ కొనసాగుతుందని, వీటిని ప్రక్షాళన చేస్తామని సర్వేపల్లి శాసన సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మనుబోలు పంచాయతీ, యాచవరం, కట్టువపల్లి వద్ద రెండు వంతెనలకు భూమి పూజ, శంకుస్థాపన చేసి మీడియాతో మాట్లాడారు. నాణ్యత విషయంలో రాజీపడే సమస్య లేదన్నారు. 2018లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మనుబోలు చెరువుకు రూ.2.62 కోట్లు, లక్ష్మీనరసింహాపురం చెరువుకు రూ.2.17కోట్లు, కొలనకుదురు చెరువుకు రూ.3.38కోట్లు మొత్తం 9.23కోట్లు జైకాన్ నిధులు మంజూరు చేశామని చెప్పారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో ఈ పనులు చేయల ేకపోయారని, చేసిన పనులు నాశిరకంగా మొత్తం నిధులు తినేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో, వైకాపా ప్రభుత్వ హయాంలో ఎవరు రైతుల సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. రైల్వే కాంట్రాక్టర్ సురేష్‌రెడ్డి టీఎస్ఆర్ నిర్మాణం పేరుతో సబ్ కాంట్రాక్టర్లకు పనులు ఇస్తే నాశిరకంగా పనులు చేసి బిల్లులు చేసుకుని వెళ్ళిపోయారని తెలిపారు. ఈ ప్రయత్నంలో మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలో రావడంతో అదే కాంట్రాక్టర్ సురేష్‌రెడ్డి సమక్షంలో నాణ్యంగా పనులు చేసేందుకు ముందుకు వచ్చాడని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను పక్కా గృహాలు, ఇరిగేషన్ పనులపై విజిలెన్స్ విచారణ కోరగానే విచారణకు ఆదేశించారని సోమిరెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముం దుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి యాచవరం గ్రామంలో పిడూరు సర్పంచ్ తిక్కవరపు వెంకటేశ్వర్‌రెడ్డి, తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి, మానుగుంట సుధాకర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. అక్కడ ముందుగా ప్రొక్లైన్ వద్ద టెంకాయకొట్టి సోమిరెడ్డి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం వంతెన నిర్మాణ శిలాఫలకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అలాగే కట్టువపల్లిలో, కొలనకుదురు మధ్య శిధిలావస్థకు చేరిన వంతెన స్థానంలో రూ.72లక్షలతో కొత్త బ్రిడ్జికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. కట్టువపల్లిలో ఆ గ్రామ టీడీపీ నాయకులు సన్నారెడ్డి నందగోపాల్‌రెడ్డి, దువ్వూరు శేషురెడ్డి, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, వేనాటి మల్లిఖార్జునరెడ్డి, పోలిరెడ్డి, శ్రీనివాసులు ఘన స్వాగతం పలికారు. నందగో పాల్‌రెడ్డి నివాసంలో సోమిరెడ్డికి పెద్ద సంఖ్యలో సమస్యలపై అర్జీలు ఇచ్చారు. అలాగే వెంకన్నపాలెం, బద్వేలు గ్రామంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పొన్నూరు రామకృష్ణయ్య, వెంకన్నపాలెం గ్రామంలో అడపాల శివకుమార్‌రెడ్డి, మేదరమెట్ల హనుమంతునాయుడు, మేదరమెట్ల శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ వద్దినేని మస్తాన్‌నాయుడు, టీఎస్ఆర్ నిర్మాణ కాంట్రాక్టర్ సురేష్‌రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ సతీష్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ అనిల్‌కుమార్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ వేమారెడ్డి, తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీఓ గండవరపు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, సానె వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, యాచవరం టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, సతీష్, గురివిందపూడి టీడీపీ నాయకులు సర్వేపల్లి శివకు మార్, మోమిడి ప్రసాద్, కొలనుకుదురు టీడీపీ నాయకులు నిఖిల్‌రెడ్డి, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, అక్కంపేట టీడీపీ నాయకులు పూండ్ల రామ్‌మోహన్‌రెడ్డి, ఎస్కే అమీర్‌భాష, టి.ఆంజనేయులు, వడ్లపూడి టీడీపీ నేత ధనేకుల రఘురామనాయుడు, వీరంపల్లి టీడీపీ నాయకులు పొట్టేళ్ల ప్రసాద్, యాళ్ళ యానాదినాయుడు, మదమనూరు టీడీపీ నేతలు నూనె లక్ష్మయ్య, ఉడతా విజయ్, చెర్లోపల్లి టీడీపీ నాయకులు కలికి వేణురెడ్డి, పొన్నూరు అశోక్, లక్ష్మీనరసింహాపురం టీడీపీ నాయకులు కరియావుల మధునాయుడు, కడియాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు



**వింజమూరు, ఆగస్ట్31ప్రభాతవార్త:** వింజమూరు ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో రాష్ట్రీయ పోషణ మా సం లో భాగంగా తల్లిపేరుమీద ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని సిడిపిఒ పద్మజా కుమారి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 1 నుండి 30వ తేదీ వరకు పోషణ మాసం , పోషకాహార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకనుగుణంగా రక్తహీనత , బరువు తక్కువ చిన్నారులను గుర్తించడం, 7నెలల నుండి 3సంవత్సరాల వయసు గల పిల్లలకు ఇవ్వాల్సిన అనుబంధ పోషకాహారం, ఫోషణ భాయి ,పడాయి భాయి కార్యక్రమాలను అంగన్‌వాడీ కార్యకర్తలు తప్పక నిర్వహించాలన్నారు. తల్లులకు, గర్భ వతులకు, బాలింతలకు అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు పాత్ర ఎంతో ఉందన్నారు. గ్రీనరీ శాతాన్ని పెంచేందుకు విరివిగా మొక్కలను నాటాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, కార్యాలయ సిబ్బంది సుధాకర్, శారద ,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో 96 శాతం పింఛన్లు పంపిణీ



**కోవూరు , ఆగష్టు 31 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో శనివారం 96 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరుజల్లులు పడుతూ ఉన్నా సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు గొడుగులు వేసుకుని మరీ ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మొత్తం మండలంలో 9533 పింఛన్లకు గానూ 9153 మందికి పింఛన్లను అందజేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## డయాలసిస్ వ్యక్తికి ఆర్థిక సాయం



కోవూరు , ఆగష్టు 31 ప్రభాతవార్త : కోవూరులోని మసీదు వీధి ప్రాంతానికి చెందిన ఎస్‌కే జాకీర్ గతఆరేళ్లుగా డయాలసిస్ చేయిం చుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, అయితే జాకీర్‌కు వైద్య ఖర్చులు నానాటికి పెరిగి పోవడంతో హ్యూమన్ టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జాకీర్‌కు 15 వేల రూ పాయల నగదును అందజేశారు. ఎస్‌కేఅహ్మద్,ఎండీ గయాజ్, షేక్ ఖలీల్, ఎస్‌కే రఫీ, ఎస్‌కే అంజాద్ బాషా, తదితరులు ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గం



**కోవూరు , ఆగష్టు 31 ప్రభాతవార్త :** పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మంచిదని పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో శనివారం ఆమె మాట్లాడుతూ నెల్లూరు డివిజన్ పరిధిలో 1.95 లక్షలు ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 83 వేల టీకాలను వేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని ఈ టీకాల వలన శాశ్వతంగా నివారించే అవకాశం ఉంటుంద న్నారు. ముఖ్యంగా పాడి రైతులు ఈ గాలికుంటు వ్యాధి టీకాలను తప్పనిసరిగా తమ పశువులకు వేయించుకోవాలన్నారు.ఈ టీకాల కార్యక్రమం సెప్టెంబర్ 18వతేది వరకు కొనసా గుతుందన్నారు. అదేవిధంగా నెల్లూరు డివిజన్‌కు సంబంధించి పాడి రైతులకు మినీ గోకులాలు 500 మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా 631 దరఖాస్తులను సంబంధిత రైతుల ద్వారా స్వీకరించడం జరిగిందన్నారు. ఈ మినీ గోకులాలకు సంబంధించిన సంబంధిత పశు వైద్యశాలలో వైద్యుల ద్వారా సమాచారం తీసుకోవాలన్నారు.

## యూనియన్‌బ్యాంక్‌తో టయోటా భాగస్వామ్యం

**నెల్లూరు,ఆగష్టు31 ప్రభాతవార్త-విద్య** తమ వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు అందించటంలో బాగంగా ఫైనాన్స్ సౌకర్యాన్ని మరింత సులభతరం చేసేందుదకు యూనియన్‌బ్యాంక్‌తో బాగస్వామ్యం చేసుకోవటం జరిగిందని టయోటా కిర్లోస్కర్ మోటార్స్ సేల్స్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని షోరూంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతు కారు వాహనదారుల అనుభవాలను క్రమబద్ధీకరించటంలో భాగంగా సమగ్రమైన ఫైనాన్స్ సౌకర్యాలను ప్రవేశ పెట్టేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పదం చేసుకోవటం జరిగిందన్నారు. కస్టమర్‌ల అవసరాలు తీర్చటం, టయటా వాహనాలను గతంలో కంటే మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావటం, ఆకర్షనీయమైన పరిష్కారాలను చూపించటం ఈ బాగస్వామ్యం లక్ష్యమన్నారు. వ్ యక్తిగత అవసరాల కోసం కొనుగోలు చేసే ఏదైనా టయోటా వాహనాల్లో గరిష్టంగా 90శాతం మేర వినియోగదారుకులు ఫైనాన్స్ అందించటం జరుగుతుందన్నారు. యూనియన్‌బ్యాంక్ వెహికల్ స్కీమ్ కింద 8.80 శాతం నుండి వడ్డీ రేట్లు ప్రారంభం అవుతాయన్నారు. 80నెలల వరకు అవుసైన ఈఎంఐ వాయిదాలు వినియోగదారుల సౌకర్యార్థం అందించటం జరుగుతుందన్నారు. వాణిజ్య వాహనాల కొను గోలుపై కూడా ఆకర్షనీయమైన ప్లాన్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు వికలాంగులు ఇబ్బంది పడకూడదనే ముందుగా ఫించన్లు



**జోరేపల్లి(రాపూరు),ఆగష్టు31ప్రభాతవార్త** రాష్టంలోని వృద్ధులు,వికలాంగులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు పంపిణీ చేస్తున్నట్లు రాపూరు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గం ఏమ్మెల్యే కురుగోండ్ల ఆదేశాలతోఆయన సెప్టంబర్ నెల ఫించన్‌లను ఒక రోజు ముందుగానే శనివారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని జోరేపల్లి గ్రామంలోనిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెల్లి సచివాలయం సిబ్బంది కలసి ఫించన్లపంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సెప్టంబర్ 1వ తేది ఆదివారం రావడంతో ఫించన్లుకోసం ఏదురు చూసే వృద్ధులు,వికలాంగులు ఇబ్బంది పడకూడదన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆలోచన చేసి వారికి ఒక రోజు ముందే ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్టాన్నిఅభివృద్ధి పథంలో నడిపే దిశగా ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆటోను ఢీ కోన్న టిప్పర్ ఆటో డ్రైవర్ మృతి



**తానంచర్ల(రాపూరు),ఆగష్టు31ప్రభాతవార్త** మండలంలోని తానంచర్ల గ్రామం వద్ద నెల్లూరు..రాపూరు రోడ్డుపై ముందు వెల్తున్న ఆటోను టిప్పర్ ఢీకోన్నసంఘటనలో ఆటో డ్రైవర్ శానాయపాళెం గ్రామానికి చెందిన బలరాం అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో శానాయపాళెం నుండి రాపూరుకు వస్తున్న ఆటో రోడ్డుపై వస్తున్న గేదను డీకోట్టింది.ఈ క్రమంలోనెల్లూరు నుండి రాపూరు వైపు వస్తున్న టిప్పర్ వేగంగా వెనుక నుండి ఢీ కోట్టడంతో ఆటోలో వున్న డ్రైవర్ బలరాంరోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాపూరు ఏఎస్ఐ వెంకటేశ్వర రావు సంఘటనా స్థలానికి చేరుకోని పరిశీలించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు , ఆగష్టు 31 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శ్రావణ మాస ఆఖరి శనివారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై దృష్టి పెట్టండి

## నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ కృష్ణకాంత్





**నెల్లూరు క్రైం, ఆగస్టు 31, ప్రభాతవార్త** శాంతి భద్రతలు పరిరక్షణ, ప్రజలు ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రధాన బాధ్యతగా ఉంటూనే పెండింగ్‌లో ఉన్న కేసులు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. శని వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధిలోని అధికారులతో ఎస్పి నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె నిద్ర, గ్రామాల సంద ర్శన చేసి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసులు దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు సంబంధిత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలి కలు, వృద్ధులు తప్పిపోయిన కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే ఛేధించాలని ఆదేశించారు. ట్రేసింగ్‌లో ఏహెచ్‌టియుతో సమన్వయం చేసుకుంటూ సిసిఎస్, సైబర్, ఐటీ కోర్ టీమ్ సిబ్బంది సహకారంతో సాంకేతికత ఆధారంగా కేసులను శోధించాలని సూచిం చారు. ప్రాపర్టీ కేసులు విషయంలో ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, బాధితులు పోగొట్టుకున్న సొమ్మును రికవరీ చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 14న జరగనున్న నేషనల్ లోక్ అధాలత్‌ను కక్షిదారులు సద్విని యోగం చేసుకునేలా పోలీస్ సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పగటి పూట, రాత్రి వేళ గస్తీలను పటిష్టంగా అమలు పరచాలని, వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించి అనుమానిత వ్యక్తులపై దృష్టి సారించాలన్నారు. రౌడీ షీటర్లు, జైలు నుండి విడుదలైన వారిపై ప్రత్యేక నిఘా సారించాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, స్టేట్ హైవే లందు హైవ్ మొబైల్స్ ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతో పాటు, బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన వార్నింగ్ సిగ్నల్ లైట్లు, సూచిక బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని, చైన్ స్నాచింగ్స్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ఫిర్యాదులపై చట్ట పరిధిలో సమగ్ర విచారణ జరపాలని, జవాబుదారీ తనంతో అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరిచాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ వారింట్లో గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి (అడ్మిన్), సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కాలం విలువైనది.. సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 31 ప్రభాతవార్త :** కాలం ఎంతో విలువైనదని, విద్యార్థులు దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని పచ్చి పాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం పాఠశాల విద్యార్థులకు హక్కులు, బాధ్యతలు తదితర అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సన్మార్గంలో పయ నించాలన్నారు. ప్రస్తుతం సాంకేతికతపై అవగాహన చేసుకుని దానిని అవసరమైన మేర సద్వినియోగం చేసు కోవాలన్నారు. ప్రతి రోజూ విద్యార్థులు ఒక పాజిటివ్ దృక్పదంతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థినులు బయటకు వెళ్లే సమయంలో పరిసరాలను పరిశీలించడమే కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. తెలియని వారు ఏమైనా చెప్తే దానిని ఆచరించవద్దన్నారు. విలువలతో కూడిన అవగాహన ప్రతి విద్యార్థికి అవసర మన్నారు. ప్రాథమిక హక్కులు ఉన్నాయని, ఇతరులను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అడిషనల్ జుడీషియన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. శివనమ్రత మాట్లాడుతూ విద్యాహక్కులపై ప్రతి విద్యార్థి అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సమాజంలో వస్తున్న సైబర్ క్రైం, తదితర అంశాలపై అవగాహన అవసరమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినులకు సమాజం పట్ల అవగాహన అవసరం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది , సభ్యులు రాంబాబు, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని భారతి పలు సూచనలు చేశారు. ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, ఉపాధ్యాయురాలు గీతామాధురి ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**సైదాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పిస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. మండల పరిధిలోని పోతేగుంట, కొమ్మిపాడు, చీకవోలు, చాగణం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్‌తో కలిసి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, చాలా హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో పెన్షన్లు పంపిణీ చేసిన జెండాదిబ్బ నాయకులు



**బుచ్చి ఆగష్టు 31 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన నారాయణనాయుడు, వెంకటరత్నం ,వేణుబాలు,నెల్లూరు పెంచలయ్య పలువురునాయకులు శనివారం ఉదయం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి సచివాలయ అధికారులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్ర చరిత్రలో ఇంత వరకు ఏ ప్రభుత్వం ముందు నెల 31 వ తేది పెన్షన్లు పంపిణీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరస్తు ప్రతి ఇంటికి పెన్షన్ ఇస్తున్నారని వారు ప్రశంసించారు. ఆర్దిశాఖా మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ఆదేశాల మేరకు నాయకు లందరు సంయుక్తంగా ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో జెండాదిబ్బ టిడిపినాయకులు ఫయాజ్,సన్నావుల్లా, చంద్రశేఖర్,హసీప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ చిత్రపటానికి పాలాభిషేకం



**నెల్లూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త- వైద్యం** నగరంలో తిరిగి భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చిత్రపటానికి శనివారం గుప్తా పార్క్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవర సుబ్బారావు ఆ డివిజన్ ఇన్‌ఛార్జీ డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్‌లు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.580 కోట్లు నిధులు వెచ్చించి సుమారు 85శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆ తరువాత వైసీపీ పార్టీ అధికారంలోకి రావడంతో మిగిలిన 15 శాతం భూగర్భ డ్రైనేజీ పనులను నిలిపి వేసిందని తెలియజేశారు. నేడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నారాయణ మరలా రూ.15 కోట్లను భూగర్భ డ్రైనేజీ పనులకు విడుదల చేసి నేడు వెంకటేశ్వరాపురంలో ఆ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తాము పాలాభిషేకం చేయడం జరిగిందని ధర్మవరం తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎనికపాటి చెంగయ్య, కలవకుంట భాస్కర్, సిద్దకళాచారి, చసీమకుర్తి వెంకటేశ్వర్లు, పద్మాబాయి, కంచి కృష్ణ, పెంచలయ్య, రాధాకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాలు



**కావలి, రూరల్, ఆగష్ట్31, ప్రభాతవార్త**కావలి జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలో సుప్రసిద్ధ జాతీయ హీకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతినిపురస్కరించుకొని ఆగష్ట్ 29నుంచి 31వతేదీ వరకు జాతీయ క్రీడా దినోత్సవాలను కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు విభాగాదిపతిడాక్టర్ పి ప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపాటానికి పూలమాలలువేసి ఘనంగ నివాళులర్పించారు.అనంతరం విద్యార్దినీ విద్యార్దులకు వాలీబాల్,బాస్కెట్‌బాల్,షటిల్ బ్యాట్‌మెంటన్,టేబుల్ టెన్నిస్,మరియు ఫుడ్‌బాల్(మెన్) తదితర క్రీడలలో పోటీలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతు విద్యార్దులు క్రీడలలో ద్యాన్‌చంద్‌ను ఆదర్శంగ తీసుకొని వారివారి క్రీడల్లో ప్రతిభకనపరచి అంతర్‌కళాశాలల,అంతర్ విశ్వవిద్యాలయ,రాష్ట్ర మరియుజాతీయ స్తాయిలో రాణించి కాళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపుని చ్చారు. సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ మాల్యాద్రి,మరియు కళాశాల అద్యాపక సిబ్బంది,విద్యార్దులు పాల్గొన్నారు.

## మరమ్మతుల్లో నాడు-నేడు వాటర్ ప్లాంట్

### - అవస్థల్లో విద్యార్థులు



**కోవూరు , ఆగస్టు 31 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో గతంలో నాడు-నేడు పథకం కింద 12 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. అందులో 7 వాటర్ ప్లాంట్లు ఇటీవల కాలంలో పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయి. సంబంధిత ప్లాంట్ ఇంజనీరింగ్ విభాగానికి పాఠశాల ప్రాధానోపాధ్యాయులు సమాచారం ఇచ్చినా వారు ఆశించిన మేర స్పందించిన దాఖలాలు లేవు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సురక్షిత నీరు అందించాలనే ఉద్దేశంతో లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఈ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినా అవి విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగపడకున్నాయి. ఫలితంగా విద్యార్థులు మంచినీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 1000 మంది పైగా విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలలో ఉన్న 5 లక్షలు విలువ చేసే వాటర్ ప్లాంట్ ఇటీవల మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులు పంచాయతీకి సంబంధించిన కుళాయి నీటిని తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఈ వాటర్ ప్లాంట్ మరమ్మతుల విషయమై జిల్లా అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన ఈ వాటర్ ప్లాంట్‌ను తిరిగి వినియోగంలోకి తెచ్చేలా విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఖలీల్ అహ్మద్‌ని పరామర్శించిన చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త** నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ఛార్జి ఖలీల్ అహ్మద్ అనారోగ్యంతో మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాస్పిటల్‌కి వెళ్లి ఖలీల్ అహ్మద్‌ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఖలీల్ అహ్మద్ క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత నేడు మరోసారి ఖలీల్ అహ్మద్‌ను నెల్లూరు జెండా వీధిలోని ఆయన నివాసానికి వెళ్లి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఖలీల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

## జిల్లా నోడల్ అధికారిగా కె. ఆదిశేషయ్య



**నెల్లూరు ఆగష్టు31ప్రభాతవార్త.వైద్యం** తుఫాన్ హెచ్చరికల నేపధ్యంలో దక్షిణ ప్రాంత విద్యుత్ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్యను జిల్లానోడల్ అధికారిగా నియమించినట్లు విద్యుత్ శాఖ జిల్లా సూపరిడెంట్ ఇంజనీర్ వి. విజయన్ పేర్కొన్నారు. శనివారంనగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్‌తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఇ మాట్లాడుతూ నోడల్ అధికారి ఆదిశేషయ్య నెల్లూరు చేరుకున్నారని తెలిపారు. బం గాళాఖాతంలో అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి తుఫాన్‌గా మరే అవకాశాలు వున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్,దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరిని నిర్ధేశించిన హెడ్ క్వార్టర్స్‌లోనే వుండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సిబ్బందికి సెలవులు రద్దు చేయడం జరిగిందనితెలిపారు. భారీ వర్షాలు పడుతాయని హెచ్చరికల నేపధ్యంలో జిల్లాలోని ప్రజలందరూ విద్యుత్ విషయాలలోజాగ్రత్తలు పాటించాలని తడిచేతో్ విద్యుత్ పరికరాలను తాక వద్దని ఎక్కడైనా విద్యుత్ లైన్స్ తెగిపడిన విషయం దృష్టికి వచ్చిన వెంటనే సంబందింత అధికారికి తెలియచేయాలని,రైతులు ఎవరూ తడిచేతో్ మోటర్ స్టాటర్ అన్ చేయవద్దని తెలిపారు. తడి చేతో్ ఇంటిలో వున్న స్విచ్ బోర్డులు కూడా ముట్టుకోరాదన్నారు. జిల్లాలోని 7విద్యుత్ డివిజన్‌లలో ఏడు కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కంట్రోల్ రూమ్‌లు 24 గంటలూ పనిచేస్తాయని ప్రతి కంట్రోల్ రూమ్‌లో జూనియర్ ఇంజనీర్ అందుబాటులో వుంటారన్నారు. నాయుడుపేట డివజన్ కంట్రోల్ రూమ్ నెం. 73826223178, గూడూరు డివిజన్ కంట్రోల్ రూమ్ నెం.7901036852,నెల్లూరు రూరల్ డివిజన్ కంట్రోల్ రూమ్ నెం. 9381815083,నెల్లూరు టౌన్ డివిజన్ కంట్రోల్ రూమ్ నెం.7901642857,కోవూరు డివిజన్ కంట్రోల్ రూమ్ నెం. 8328082583,కావలి డివిజన్ కంట్రోల్ రూమ్ నెం.7901056906,లతో పాటు విద్యుత్ భవన్‌లో వున్న కంట్రోల్ రూమ్ నెం.9440817468 అన్నారు. ఓవరాల్‌గా విద్యుత్ భవన్ నుండి నోడల్ ఆఫీసర్ సూపరిడెంటింగ్ ఇంజనీర్ పర్యవేక్షిస్తుంటారని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నెల్లూరు,ఆగష్టు31 ప్రభాతవార్త-విద్య** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదరి ్శ, నెల్లూరునగర పర్యవేక్షకుల గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జనసేన అధినేత,రాష్ట్ర డిప్యూటీసిఎం పవన్‌కళ్యాణ్ జన్మదినోత్స వేడుకల్లో భాగంగా శనివారం నగరంలోని స్దానిక గాంధీబొమ్మ సెంటర్‌లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తమ అధినేత ఆశయాల్లో బాగంగా క్లీన్‌ఆంధ్రా, గ్రీన్ ఆంద్రా నినాదంలో బాగంగా నేడుతమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి మేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు నేడు 2000 మెక్కలను జిల్లా అటవీశాఖ సహకారంతో పంపిణీ చేయటం జరిగిందన్నారు. నాలుగురోజులపాటూ సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. నేడు మొక్కల పంపిణీ చేపట్టామని,ఆదివారం తమ పార్టీ జిల్లా ప్రధాన కార్యాయంలో మోగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నామని తెలిపారు.నగరంలోని మద్రాసు బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమా న్నిచేపట నున్నామని తెలిపారు. బావి తరాలు బాగుండాలంటే మెక్కలను పెంచాలని సూచించారు. భావితరాలు బాగుండాలని కోరుకునే వాల్లలో తమ అధినేత పవన్ కళ్యాణ్ అగ్రస్దానంలో నిలుస్తారన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 2వేల మెక్కలను పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా అందరూ పాల్గొని జన్మదినోత్సవ వేడుకలను విజయవతం చేయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కృష్ణారెడ్డి ,జిల్లా కారా ్యలయ ఇన్‌చార్జ్ జమీర్, శ్రీపతి రాము, సుధామాదవ్, నందిని, మురళీరెడ్డి, ప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



పెంచలకోన(రాపూరు),ఆగష్టు31ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి నిత్య కళ్యాణ మండపం లో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషే కం,పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని, స్వామి, అమ్మవార్లకళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ కె. విజయసాగర్ బాబు,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్యస్వామి, అర్చకస్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి,వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## శ్రీకామాక్షిదేవి సమేత శ్రీ భమేశ్వరస్వామి ఆలయంలో మహాకుంభాభిషేకం

### నేడు మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాక



**సంగం ఆగష్టు 31 ప్రభాతవార్త** సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామంలో శనివారం వైభవంగా చండియాగం నిర్వహించారు.అర్చకులు వేద మంత్రోచ్చరణ నడుమ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమానికి ఆర్ధిక శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు పగడాల రఘురామయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు , ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారి కార్యక్రమంలో పాల్గోనాలని ఆయన కోరారు.

## ఉద్యానవన శాఖ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి



**వింజమూరు, ఆగస్ట్31ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సీడిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో రైతులు నిలవాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఊటుకూరులో ఆయిల్‌ఫామ్ నిఘా ప్లాంటేషన్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా గ్రామంలోని మాదినేని కాంతమ్మ, సరస్వతిల పొలాల్లో మెగా ప్లాంటేషన్ ఆయిల్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు జిల్లాలో 6600హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్‌ఫాం మొక్కలను సాగుచేస్తారన్నారు. ఆయిల్‌ఫాం సాగుచేయడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గ ప్రాంతంలో రైతులు ఆయిల్‌ఫాం సాగుకు మక్కువ చూపాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగుకోసం రైతులకు హెక్టార్‌కు 29వేల రూపాయలను అందజేస్తుందన్నారు. పామాయిల్ సాగుపంటలో అంతర్‌పంటల సాగుకు వీలుంటుందన్నారు. ఎరువుల యాజమాన్యంకోసం 4సంవత్సరాలకు హెక్టార్‌కు 42వేల రూపాయలు రాయితీ ఇస్తారన్నారు. ఆయిల్‌ఫాం, పండ్లతోటల ఫారంఫాండ్లు నిర్మిస్తే 75వేలు మంజూరు చేస్తారని దానికి 50శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎంఐపి పిడి బి.శ్రీనివాసులు, వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఊటుకూరు సర్పంచ్ రొడ్డా వెంగమ్మ, ఎంపిటిసి సభ్యురాలు గవ్వల మల్లిఖార్జున, వ్యవసాయ శాఖ ఎడిఎ ఎన్.రామిరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వర్‌రావ్, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి , వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, మాదినేని నాగేశ్వరరావ్, గోరంట్ల నాగభూషణం, కొండారెడ్డి, ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గీతాంజలిలో పరీక్షా ఫలితాలు విడుదల



**కోవూరు , ఆగస్టు 31 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరీక్షా ఫలితాలను విడుదల చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటానమస్ గుర్తింపు పొందిన తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలపై కూడా అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్ జేవీ నాగేష్ కుమార్ పర్యవేక్షణలో ఫలితాలు విడుదల చేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినర్ శ్రీధర్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## వేదగిరిపై టూరిజం డెవలప్మెంట్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ టూరిజం ప్రాజెక్టు ప్రసాద్ స్కీం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని టూరిజం అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన టూరిజం ప్రాజెక్టు ప్రసాద్ క్రింద నరసింహకొండలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కలెక్టర్ టూరిజం అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎక్కడెక్కడ ఏయే అభివృద్ధి పనులు చేపట్టనున్నారో తెలుసుకున్నారు. ఆలయంలో రాగిపూత, శ్లాబు నిర్మాణ పనులు, అన్నదాన సత్రం విస్తరణ, భక్తుల విశ్రాంతి హాలు, టికెట్ కౌంటర్, క్లాక్ రూం, క్యూలైన్ల ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, ఆలయ సమీపంలోని దశావతరాల విగ్రహాల వద్ద పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రసాద్ స్కిం ద్వారా ఆలయంలో అభివృద్ధి పనులకు రూ. 18.90 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం ప్రాజెక్టు క్రింద ఆలయంలో అవసరమైన పనులకు తొలుత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులు, ఆలయ అర్చకులు, ట్రస్టుబోర్డు సభ్యులతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా భక్తులకు అవసరమైన కనీస అవసరాలపై దృష్టిపెట్టి భవిష్యత్‌లో ఇబ్బందులు రాకుండా పనులు పూర్తిచేయాలన్నారు. ఆలయంలో భక్తులకు నీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కిం ద్వారా మంజూరు చేయనున్న నిధులను సద్వినియోగం చేసుకుని ఆలయంలో అభివృద్ధి పనులతో పాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని అధికారులకు సూచించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కలెక్టరు వెంటన జిల్లా పర్యాటక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఇ వంశీకృష్ణ, ఆలయ ఈవో సుధీర్ తదితరులు ఉన్నారు.